కథ

# విరాజిత

“ఈ శ్రమం గురువుగారిది. లోపలికి వెళ దామా?” అడిగ షు రామమూర్తి.

అంగీకారసూచకంగ తలవూపింది గాయత్రి.

“స్వామీ! ఈవిడ గాయత్రి ” పరిచయం చేసాడు.

రెండుచేతులూ జోడించి న స్కారం చేసింది. ప్రతి నమస్కారం చేసి, కూర్చోమన్నట్లు సైగ చేశాడు  ్వామి.

ఇద్దరూ సద్దుకున్నాక అడిగాడు “మా ధ్యాత్మిక కేంద్రం ఎలా ఉందమ్మా?”

“చాలా ప్రశాంతంగా ఉందండి?  జీవితాన్ని ఇక్కడే గడపాలన్న కోరిక కలుగుతో ది.”

“లగ్జరీస్‌లో పుట్టిపెరిగినదానిలా క పిస్తున్నావు. కంఫర్ట్స్ కాదుకదా, ఒక్కోసారి నెసెసిటీస్‌కి కూడా తడుముకోవాల్సి రావచ్చు, తట్టుకోగలవా?”

“మనసు మొద్దుబారిపోయినప్పుడు, శారీరక అసౌకర్యాలు పెద్దగా ఇబ్బంది పెట్టవని నేనను కుంటున్నాను స్వామీ!”

“ఇంత చిన్న వయసులోనే ఎం కింత విరక్తి?”

“నాకు నలభై ఆరు సంవత్సరాలు” గ్లీషులోనే చెప్పింది గాయత్రి.

స్వామి చిన్నగా నవ్వాడు.

“నలభై ఆరు సంవత్సరాలు వినడాని పెద్దవయసే. అనుభవించడానికి మాత్రం చిన్నవ సు” గాయత్రి కళ్ళుదించుకుంది. “నా  డుకు దృష్టిలో నాది పెద్దవయసే స్వామీ! వ ాలను కూర్చుని ‘కృష్ణ, రామ’ అనుకో ల్సిన వయసు.”

“మీ అబ్బాయి పేరేవిటి?”

“శ్రీధర్!”

“శ్రీధర్ మీద కోపం వచ్చిందా గా త్రీ” మృదువుగా అడిగాడు స్వామి.

“లేదు స్వామీ! శ్రీధర్ ఆ మాట గానే, పది సంవత్సరాల క్రితం ఇప్పటి పరిస్థితి రైతే, ఇదే సలహా ఇచ్చేవాడా అని ఆలోచించా ఇచ్చి ఉండేవాడు కాదు. నా అంతట నేను వె నన్నా వద్దని గొడవ చేసేవాడు. కారణం అవ ం. ఆ అవసరం ఇప్పుడు తీరిపోయింది. మాన సంబంధాలన్నీ ఆర్థిక సంబంధాలే అని ఎక్కడో  వాను. రక్తసంబంధాలు కూడా అవసరార్థం పెం కోబడే బంధాలేనని తెలుసుకున్నాను. ఇది గ్రహి చగానే కుటుంబ జీవితం మీద నాకు విరక్తి  గింది. వేదాంత శాస్త్ర అభ్యాసానికి విరక్తి ఒక ప్రైమరీ రిక్వైర్‌మెంటనీ, వానప్రస్థానానికి నువైన సమయం ఇదేననీ చెప్పి రామమూర్తిగారు నన్ను ఇక్కడికి తీసుకువచ్చారు.”

స్వామి కొద్దిసేపు మౌనం వహించి తర్వాత అడిగాడు. “నువ్వేం చదువుకున్నావు గాయత్రీ?”

> ఇప్పుడు ఆలోచిస్తే, తన మనస్తత్వం పట్ల తనకే చిరాకు కలుగుతుంది. అతడి కష్టసుఖాల్లో సగభాగం భార్యది అనుకుని, ముప్పాతిక భాగం మోసిన తనకే అతడి సంపాదన మీద అధికారం లేదన్న నిర్ణయానికి ఎలా వచ్చిందా అని ఆశ్చర్యపోతూంటుంది. గాయత్రిలో ఇటువంటి ఆలోచనలు సుడితిరుగుతూండగానే రామమూర్తి ప్రార్థన ముగించుకుని వచ్చేవాడు.

“బిజినెస్ మేనేజ్‌మెంట్‌లో పి.జి చేసాను”

“ఉద్యోగం చేసావా? చేస్తున్నావా?”

“చేసాను స్వామీ, ఒకటి కాదు నాలుగు. భార్యగా, తల్లిగా, కూతురుగా, కోడలిగా! అన్నీ అదాయం లేని ఉద్యోగాలే” చిరునవ్వుతో చెప్పింది.

స్వామి ఏమీ వ్యాఖ్యానించలేదు. చిన్నగా నవ్వుతూ, తలపంకిస్తూ వింటూ కూర్చున్నాడు. రామమూర్తిని రెండు, మూడు ప్రశ్నలడిగాడు.

పదినిమిషాల తర్వాత గాయత్రి, రామమూర్తి సెలవు తీసుకుంటున్నట్లు లేచినిలబడ్డారు. గాయత్రి బయటికి వెళ్లబోతూ ఒక్కక్షణం ఆగింది.

ప్రశ్నార్థకంగా చూసాడు స్వామి.

“నేను నాలుగు ఉద్యోగాలు చేసానని చెప్పినప్పుడు మీరు మౌనంగా విన్నారు. ఇవి ప్రతి స్త్రీ నిర్వర్తించే ఆదాయంలేని ఉద్యోగాలే కదా! అని మీరెందుకు అడగలేదు?”

“స్త్రీ జీవితంలో, అనుబంధంగా పరిగణించాల్సిన బంధం, బంధనంగానూ, బరువుగానూ పరిణమిస్తోందంటే, దానికి కారణం కుటుంబ సభ్యుల ప్రేమరాహిత్యమో, బాధ్యతారాహిత్యమో అయి ఉంటుంది! విభేదాలు తొలగి; కుటుంబ జీవనానికి దగ్గరవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.”

“నేను వెనక్కి వెళ్లదలచుకోకపోతే?”

“ఈ ఆధ్యాత్మిక కేంద్రం, జీవితాన్ని పరిపూర్ణంగా అనుభవించి సంతృప్తులైనవారికి ఆహ్వానం పలుకుతుంది కానీ, జీవితం మీద అనురక్తితో విరక్తులైనవారికి కాదు గాయత్రీ.”

“అనురక్తితో విరక్తులవడమా? నాకర్థం కాలేదు” ఆశ్చర్యంగా అడిగింది.

స్వామి నవ్వి ఊరుకున్నాడు.


★ ★ ★

“మీరిందాక, నేను వెళతానన్న శ్రీధర్ ఒప్పుకునేవాడు కాదు అన్నారు; నిజం చెప్పండి. మీకప్పుడు బంధాలని తెంచుకుని కేర్-ఫ్రీ జీవితాన్ని గడపాలనిపిస్తే శ్రీధర్‌ని, రమ్యనీ, మీ భర్తనీ వదిలి వెళ్లివుండేవారా? కాదని నేననుకుంటున్నాను.”

“వెళ్లివుండేదాన్ని కాదు. అప్పటి నా పరిస్థితి బాగుండటం ఒక కారణం; తల్లిగా నా ధర్మం నేను నిర్వర్తించాలన్న బాధ్యత నాకు తెలియడం, మరో కారణం! అయినా, బాధ్యతల భాషలో సంభాషించడం నా ఉద్దేశం కాదు రామమూర్తి!

నీకు చదువు చెప్పించాను. నిన్ను పెంచాను...దానికింత ఖర్చయ్యింది, ఇప్పుడు నువ్వు సంపాదనాపరుడివయ్యావు, నా బాధ్యత నువ్వు వహించాలి. నా ఆర్థికావసరాలు నువ్వు తీర్చాలి...ఈ పంథాలో మాట్లాడిడే, అది వ్యాపార ఒప్పందం అవుతుంది. రక్తసంబంధీకుల మధ్య వుండాల్సింది అనుబంధం, ఆత్మీయత కానీ, వ్యాపార ఒప్పందం కాదుకదా! శ్రీధర్‌కి నేను చెప్పింది ఇదే! వాడికి నిజంగానే అర్థం కాలేదో, అర్థం కానట్లు నటించాడో నాకు తెలియదు! నా

ఆర్థికావసరాలు తీర్చు అని డిమాండ్ చెయ్యడం ఎంత తేలిక్కో, నన్ను ప్రేమించు, నన్ను అభిమానించు అని రిక్వెస్ట్ చేయడం అంత కష్టం. తీరా అంత కష్టపడీ అడిగాక, ఆ రిక్వెస్ట్‌ను ఎదుటి వ్యక్తి ఎగతాళిగా తీసిపారేస్తే అది నరకం! అదంతా భరించవలసిన అవసరం నాకు లేదు. అందుకే నాదారి నేను వెతుక్కోవాలనుకున్నాను. అదృష్టవశాత్తూ మీలాంటి మంచి మనసున్న వ్యక్తి స్నేహం దొరికింది. ఇక నా కొత్తజీవితాన్ని ప్రారంభించడమే తరువాయి.''



రామమూర్తి శ్రద్ధగా విని అడిగాడు. ''మీ రమ్యతో ఒకసారి మాట్లాడి చూడకపోయారా? తల్లి మనసుని ఆడపిల్ల బాగా అర్థం చేసుకుంటుందంటారు కదా!''

గాయత్రి ఒక్కక్షణం తటపటాయించింది. ''నేను మీకొక విషయం చెప్తాను. విన్నాక, మీరేమీ అనుకోకూడదు.''

''చెప్పండి! స్నేహితుల మధ్య అలాంటివేమీ ఉండవు'' ప్రోత్సహించాడు.

''వారం క్రితం, నాకూ రమ్యకీ మధ్య చిన్న గొడవలాంటిది జరిగింది.''

''గొడవలాంటిదా? అదేవిటి? ఎందుకని? మీరు నాకు చెప్పనేలేదు.''

''కారణం మీరే, పరోక్షంగా!''

''నేనా?'' ఆశ్చర్యంగా అడిగాడు.

''అవును! క్రితం ఆదివారం పొద్దున్నే ...చ్చి, 'మా కొలీగ్స్ అందరూ నువ్వెవరో బట్టతల...కు ల్‌తో తిరుగుతున్నావని చెప్పుకుంటున్నారు, ...కు చాలా బాధగా ఉంది'' అని ఫిర్యాదు చేసిం...

''మైగాడ్! మరీ అంత సూటిగానా? మీరేమన్నారు?''

''అంత బాధగా ఉంటే, చక్కటి నొక్కుల క్రాఫ్ ఉన్న అంకుల్‌ని వెతికిపెట్టు, అతడితోనే తిరుగుతానన్నాను.''

బిత్తరపోయాడు రామమూర్తి. ''అలాగనేసారా?''

''అనక?'' నవ్వింది, ''ఎంత మాటన్నావే, మీ నాన్నకి ముఖం ఎలా చూపించనే అని వెక్కులు పెట్టాలంటారా?''

''ఛ! ఛ! అలాగని కాదు. కానీ...మరీ ఇలాగా?'' మాటలకి తడుముకుంటూ అడిగాడు.

''అన్నిటికంటే వంటరితనం నన్నెక్కువ బాధపెడుతుందని ప్రభాకర్‌కి, రమ్యకి, శ్రీధర్‌కి...ముగ్గురికీ తెలుసు! కానీ ఎవ్వరూ ఈ బాధకి విలువనివ్వరు! ఈ మనస్తత్వమే నన్ను వంటరితనం కన్నా ఎక్కువగా బాధపెడుతుంది. ఈ విషయం విడమరచి చెప్పినా, ఎవరూ మనసుకి పట్టించుకోరు! 'కృష్ణ, రామ' అనుకోమని శ్రీధర్ సూచిస్తే, టీవీలో వచ్చే ఏడుపుగొట్టు సీరియల్స్ చూస్తూ కూర్చోమని రమ్య సలహా ఇచ్చింది. వాళ్ళ సహచర్యాన్ని ఆశించింది, నాకేం చెయ్యాలో తెలియక, ఏమీ తోచక, పొద్దుపోక కాదుకదా! అందుకే వచ్చేశాను.''

''కాలం మారిపోయింది గాయత్రిగారూ! ఈ కాలంలో ఎవరి జీవితాలు వారివి! ఎదుటివారి నుంచి మనమేమీ ఆశించకూడదు. అయాచితంగా అభిమానాన్ని కురిపిస్తే అపురూపంగా ఆస్వాదించి వదిలేయాలి అంతే! అలవాటు పడ్డామనుకోండి...'' మధ్యలోనే ఆపేసి, అర్థవంతంగా చూసాడు.

''ఎంత తేలికగా చెప్పేసారు? ఎవరి జీవితాలు వారివా? ఈ చిన్న నిర్వచనాన్ని నమ్ముకుని జీవించవలసిన పరిస్థితే వస్తే, పెళ్ళిళ్ళెందుకు, పిల్లలెందుకు, బంధాలు, బాధ్యతలు ఇవన్నీ ఎందుకు? 'ఏకో నారాయణ' అనుకుని జీవితం సాగిస్తే సరిపోదా?

డబ్బుని, మెటీరియల్ కంఫర్ట్స్‌ని ఆశించడం

**అర్చన రాంపల్లి**

మానవ లక్షణం, మానవ సహజం. నీనుం ాకు భద్రత కావాలి, వైవాహిక జీవితం కావాలి, ప్రతి ష్ఠలు, గౌరవ మర్యాదలూ కావాలి, నా అవ రాలు తీరాలి. నీ ఒడి కావాలి, అది అందించే ర్పు కావాలి, నీ ప్రేమ ఆత్మీయత కావాలి, వన్నీ అందుకున్న నేను, బయటి ప్రపంచంలో తగా విజృంభిస్తుంటే, నువ్వు అనామకంగా వ రిత నంతో, ఒత్తిడితో మగ్గిపోవాలి. నేను తిరిగి న్ను చేరేదాకా నీ వ్యాపకం నువ్వు చూసుకోవాలి వస రార్థం నిన్ను చేరేసరికి నీ చేతులు చాచి నన్ను ్వాగ తించాలి...ఇది...ఇది ఈ ఆలోచనా వి నం మాత్రం జంతు లక్షణమే...''

''ప్లీజ్! ప్లీజ్ కూల్‌డౌన్ గాయత్రీ! మీరు ద్రేక పడుతున్నారు. ప్లీజ్! కంట్రోల్ యువర్ ్ఫ్'' కంగారుగా భుజం తడుతూ చెప్పాడు ామ మూర్తి.

తన భావోద్వేగం నుంచి బయటికి వచ్చి రిస రాలు గమనించగానే అవమానంతో, సి తో, ఆమె ముఖం ఎర్రబడింది.

తను ఎంత బిగ్గరగా అరిచిందోకానీ, ాలు గైదు కాటేజీల అవతలివారు కూడా బయట వచ్చి ఆశ్చర్యంగా కుతూహలంగా చూస్తున్నారు. ంద గజాల దూరంలో ఉన్న హాల్లోంచి, సాధకు కిటి కీలగుండా తొంగిచూసి వెళుతున్నారు.

అంత ఇబ్బందికర పరిస్థితిలోనూ ఆమె ఆశ్ర మవాసుల ప్రవర్తన చూస్తే ముచ్చటేసింది. ంగు తున్నదానిని ప్రేక్షకుల్లా చూస్తున్నవారిని కం సైగ ద్వారా, చిన్న మందలింపు ద్వారా లోపలికి ంపు తున్నారు.

ఇదేమీ అంత అసహజమైన ప్రవర్తన కాద ట్లు గాయత్రిని చిరునవ్వుతో పలకరిస్తున్నారు.

''ప్లీజ్! దయచేసి నాకేదైనా కాటేజ్‌ని రగా చూపించండి'' అస్పష్టంగా చెప్పింది.

''రండి. మీకు అలాట్ చేసినది ద ్లోనే ఉంది'' చెప్తూనే ఆమె అరచేతిని అందుకు గబ గబా తీసుకువెళ్ళాడు రామమూర్తి.

గదిలోపలంతా శుభ్రంగా, అందంగా ఉంది.

ఈత చాప ఒకటి నేలమీద పరిచి, మరొకటి చుట్టచుట్టి గోడకా నించి వుంది. మరోమూల చిన్న స్టూలు. దానిమీద మట్టికుండ. పైన గ్లాసు బోర్లించి ఉంది.

పక్కమీద దిండు సర్ది చెప్పాడు.

''కాసేపు విశ్రాంతి తీసుకోండి. నేను ఒక గంట బయటికి వెళ్ళొ స్తాను.''

రామమూర్తి తలుపు దగ్గరికి లాగి వెళ్ళిపోయాడు.

గాయత్రి నడుం వాల్చింది.

'తనెంత బయటపడిందీ రోజు? ఎంత ఆవేశప డింది? ఉద్రేకాలనే అదుపు చేసుకోలేనివారు యోగసాధన ఎలా చేయగలరు? తనకి తెలుస్తూనే ఉంది! ఇదంతా ప్రభాకర్‌తో జరిగిన వాగ్యుద్ధం ఫలితమే! రమ్యనీ, శ్రీధర్‌ని మాటవరసకంది కానీ, అసలు బాధ్యత వహించవలసినవాడు భర్తే కదా!'

ఆరోజేమయ్యింది. రమ్య వచ్చి వెళ్ళినరోజు! ప్రభాకర్ ఇంటికి రాగానే జరిగినదంతా తనే చెప్పే సింది.

★ ★ ★

''నువ్వు, పిల్లలు నాకు మానసికంగా దూరమ వుతున్నారనిపిస్తోంది ప్రభాకర్.''

''అలాంటిదేమీ లేదు! అదంతా నీ ఆలోచనల లోని లోపం.''

''నువ్వు నీ ఆనందాన్ని నీ వ్యాపారంలో, డబ్బు సంపాదనలోనూ, సంఘంలో గుర్తింపు, హోదా పొందటంలోనూ వెతుక్కుంటున్నావు. రమ్య, శ్రీధర్ వారి ఉద్యోగాలలోను, వ్యక్తిగత కుటుంబ జీవితంలోనూ వెతుక్కుంటున్నారు. నాతో కలిసి గడపడానికి మీరెవరూ ప్రాధాన్యత ఇవ్వటం లేదు.''

ప్రభాకర్ కాగితాల్లోంచి తలెత్తకుండా చెప్పాడు. ''అదేం కాదు''

''మొన్న చెన్నైకి చెందిన కన్‌సైన్‌మెంట్‌లో లక్ష దాకా లాభం వచ్చిందట కదా!''

ప్రభాకర్ వేళ్ళ కదలికలు ఆగిపోయాయి.

''ఏదో పంజాబీ ధాబాలో జోరుగా సెలబ్రే షన్లు, పార్టీలు జరిగాయని విన్నాను. ఇదంతా నానుంచి రహస్యంగా ఉంచాల్సిన అవసరమే ముంది?''

''రహస్యమేవిటి? నువ్వు బిజీగా వున్నావేమో నని!''

''బిజీ! ఆ పదం నిన్ను పెళ్ళి చేసుకున్నరోజే నా జీవితం నుంచి తొలగిపోయింది. పెద్దవాళ్ళయిన మీ అమ్మానాన్నలని బాధ్యతగా చూసుకునేందుకెవరూ లేరని, కోడలిగా ఆ బాధ్యత నాదేనని చెప్పి, బంగారం లాంటి ఉద్యోగాన్ని మానేయమన్నావు, మారు మాటాడకుండా మానేశాను.

ఆరు సంవత్సరాలు శాస్త్రీయ నాట్యాన్ని నేర్చుకున్నదాన్ని, 'స్టేజ్ పెర్ఫామెన్స్‌లంటూ ఇల్లు పట్టకుండా, ఊరు పట్టుకుని తిరిగితే, నీ ఉద్యోగం మద కాన్‌సన్‌ట్రేట్ చెయ్యలేవు కాబట్టి, ఆ ఇంట్రెస్ట్ లన్నీ వదిలిపెట్టేయమన్నావు.

నీమాట తీరులోని గొప్పతనమేమిటో కాని, విన్నంతసేపు అదే కరెక్టనిపిస్తూంటుంది. గృహిణి గానూ, తల్లి గానూ తన బాధ్యతలని సంపూ ర్ణంగా నిర్వర్తించలేని స్త్రీ జన్మ..ఏం జన్మ అనుకు న్నాను.

నీ 'అడుగులో అడుగువేసి' కాదు, 'నీ జీవి తంలో నా జీవితాన్ని కలిపేసి' ఇన్ని సంవత్సరాలు నడిచాను. ప్రతిఫలంగా నువ్వు నాకు మిగిల్చిన గొప్ప ఆస్తి ఈ వంటరితనమా?''

''ఏవిటి గాయత్రీ నీ గొడవ? నీకంతగా తోచ కపోతే ఉద్యోగంలో చేరు, డాన్సు క్లాసులు తీసుకో'' విసుక్కున్నాడు.


''నువ్వు వద్దంటే మానేయాలి, చేరమంటే చేరాలా! నా ఆసక్తి, నా ఇంట్రెస్టు, నా ఓపిక, నా వీలు...ఇవేమీ అవసరరం లేదా? యాభై చేరుకుం టున్న వయసులో కూడా నాకు నచ్చినట్లు ప్రశాం తమైన జీవితాన్ని గడిపే హక్కులేదా నాకు?''

'' పెద్దమాటలు మాట్లాడుతున్నావు'' కొంచెం కోపంగా అన్నాడు.

''నేను మాట్లాడినవి పెద్దమాటలు అని స్ఫురిం చిన పెద్దమనిషీ, నీకోసం నీ ఇల్లాలు నిర్వహించిన పెద్దపనులు గుర్తురావటం లేదా?''

''నీకు నువ్వే గొప్పతనం ఆపాదించుకుంటే సరిపోదు గాయత్రీ! ప్రపంచంలో ఈ బాధ్యతలని నిర్వహించిన ఆడదానివి నువ్వొక్కదానివే అన్నట్లు మాట్లాడతావేవిటి? వేలు, లక్షలమంది చేస్తు న్నారు.''

''కోట్లు సంపాదించి భార్య ఒడిలో కుమ్మరిస్తున్నవాళ్ళు, భార్యే సర్వ స్వంగా భావిస్తూ, మరో అమ్మాయి వైపు దృష్టి సారించకుండా జీవిస్తున్న వాళ్ళు, కుటుంబాన్ని ఆర్నెల్లకోసారి వరల్డ్‌టూర్‌కి తిప్పేవాళ్ళు, భార్య వ్యక్తి గత జీవితాన్ని బలిచేయకుండానే వారి వృత్తి ఉద్యోగాలలో నిలదొక్కుకోగలి గినవాళ్ళు, భార్యలోని కళాకారిణిని ప్రోత్సహించి ఆకాశమంత ఎత్తుకి ఎది గేట్లు సహకరించినవాళ్ళు కూడా వేలు, లక్షలమంది వున్నారు. ఆ మగవాళ్ళతో నిన్నింతకాలం పోల్చకపోవడమే నా



పొరబాటు?''

ప్రభాకర్ ముఖం నల్లబడింది. జవాబు ...ప్పులే నట్లు చూసాడు.

గాయత్రి నెమ్మదిగా సంబాళించుకుం...

''నీ కొత్త పర్సనల్ అసిస్టెంట్...ఏ... ఆ అమ్మాయి పేరు...రాధా? తనకీ నీకూ ...ధ్య చాలా దగ్గరి సంబంధాలేర్పడుతున్నాయ... తెలిసింది. దీనికేం వివరణనిస్తావు?''

వచ్చినప్పటినుంచి గాయత్రి తన పొర...ట్లని ఎత్తిచూపడం, నిలదీసి మాట్లాడుతున్న...కు కలిగిన ఇరిటేషన్, కట్టుకున్న భార్య ముం... తను దోషిలా నిలబడవలసిన పరిస్థితికి ...గిన కోపం..అన్నీ కలిసి ప్రభాకర్‌కి ఒకలాంటి ...కసిని కలిగించాయి.

దొరికిన అవకాశాన్ని వదులుకోకుండా అను నయంగా అన్నాడు. ''ఫార్టీస్‌లో ఆడవా...లోని ఆకర్షణ తగ్గుదల చూపించడం మొదలవ...ంది గాయత్రి! భర్త, పిల్లలు, చుట్టూ ఉన్న ప్ర...ంచం. దాని కారణంగానే నలభైలలో స్త్రీలకు దూ...మవుతుంటారు. దానికి నన్ను నిందించక...డా, మమ్మల్ని 'హోల్డ్' చేసే కెపాసిటీని న...ల్లా పెంచుకోవాలా అని ఆలోచించడం ప్రా...భిస్తే మంచిది.''

''హోల్డ్ చేసే సామర్థ్యాన్నా?'' ఆ మా... విన గానే ఆమె ఆవేశం రెట్టింపయింది.

''హోల్డ్ చెయ్యడానికి నేనేమైనా హ...నా, హోల్డర్‌నా?'' స్వరం హెచ్చించి అరుస్తు...ట్లు అడిగింది.

తను ఆశించిన స్థాయిలోనే ఆమె ఉద్రేక...డం గమనించి సంతృప్తి చెందాడు ప్రభాకర్.

''ఏమన్నావు? నలభైలలో ఆకర్షణ ...గ్గు ముఖం పడుతుందా? మరి మగాళ్ళకి ...చ్చు ముఖం పడుతుందా?'' హేళనగా అడి...ంది.

''హే ఇడియాటిక్. హోల్డింగ్ కెపాసిటీ ...కుండాలి. ఎమోషనల్ అటాచ్‌మెంట్ మీకు ఉం...క్కరలేదు. హే డిజ్‌గస్టింగ్. నాలో ఆకర్షణ ...గ్గిపోయింది. ఆ కారణం చేత నా అవసరం నీకు కనిపించడం లేదు. కాబట్టి నాకు తగిన సర్కిల్‌ని నేను వెతుక్కోవాలి. ఇదేనా నువ్వు చెప్పదలుచుకున్నది.''

ప్రభాకర్ మాట్లాడలేదు.

అతడిచేత మాట్లాడించవలసిన అవసరం గాయత్రికి కనిపించలేదు.

★ ★ ★

ఆశ్రమంలో అన్నిటికంటే గాయత్రికి నచ్చినే అంశం ఏమిటంటే, ఎవరూ ఎవరినీ శాసించకపోవడం.

ఇష్టమొచ్చినంతసేపు నిద్రపోవచ్చు. ఆకలేసినప్పుడల్లా ఆహారం అడగవచ్చు. మనసు కుదిరినప్పుడు ప్రేయర్ హాలుకి వెళ్లి ప్రార్థన చేసుకోవచ్చు.

యోగాసనాలు ప్రాణాయామం, హఠ యోగం, రేకీ, ప్రాణిక్ హీలింగ్, సూర్యనమస్కారాలు ఎవరికి నచ్చినది వారు అభ్యసిస్తూంటారు. ఆధ్యాత్మిక ప్రసంగాలు, చర్చలు, హరికథా కాలక్షేపాలు, తోటపని సరేసరి. ఇది ఆచరించితీరాలి అన్న నియమం లేకపోవడం గొప్ప విశేషంగా తోచిందామెకి.

ప్రతి మనిషికీ కొన్నిరోజులు మనసుకు నచ్చినట్లు జీవించనిస్తే, కొంతకాలం గడిచేసరికి, క్రమశిక్షణతో కూడిన దినచర్య ఆటోమాటిక్‌గా అలవడుతుందని స్వామి అభిప్రాయం. ఆయన నమ్మకానికి బలం చేకూరుస్తూ రోజులు గడిచేకొద్దీ అక్కడివారికి ఒక ప్రణాళికాబద్ధమైన జీవనశైలి ఏర్పడుతూంటుంది.

పక్షుల కిలకిలారావాల శబ్దంతో నిద్రనుంచి మేలుకున్న తొలిరోజు, గాయత్రి మనసంతా అవ్యక్తమైన అనుభూతితో నిండిపోయింది. ఆ అహ్లాదకరమైన ప్రకృతిని ఆస్వాదిస్తూ వుండిపోయింది చాలాసేపు! ప్రభాకర్ కోసం మోగే ఫోన్లు, కార్ల మోటార్ల రణగొణధ్వని, తనకోసం కాచుకుని కూర్చున్న పనిని గుర్తుచేసి, క్షణక్షణానికీ రక్తపోటుని పెంచే గడియారం ముల్లు చప్పుడు...మొన్నటిదాకా ఇదే ఆమె మేలుకొలుపులు.

డబ్బుమీద వున్న జాగ్రత్తో, పొదుపో, భార్య ఆరోగ్యం పట్ల వున్న నిర్లక్ష్యమో, ఏది కారణమో కానీ ఆమె పనిభారం తగ్గించడానికి ప్రత్యామ్నాయం గురించి ప్రభాకర్ ఎప్పుడూ ఆలోచించ లేదు.

తన వయసు స్త్రీలందరూ దాదాపు పాతిక సంవత్సరాలనుంచి ఉద్యోగాలు చేసి, లక్షలకొద్దీ సంపాదిస్తూంటే, తను హౌస్‌వైఫ్‌గా జీవితం గడుపుతూ కూడా అసిస్టెంట్ల గురించి ఆలోచించడమేమిటన్న భావన గాయత్రిని ఇబ్బందిపెట్టి, పనితాలూకు బాధ్యతనంతా వహించేలా చేసేది. దీన్ని మించి, ఆర్థికంగా అతడిపైన ఆధారపడుతున్నాన్న ఆత్మన్యూనతాభావం మరొకటి.

ఇప్పుడు ఆలోచిస్తే, తన మనస్తత్వం పట్ల తనకే చిరాకు కలుగుతుంది. అతడి కష్టసుఖాల్లో సగభాగం భార్యదనుకుని, ముప్పాతిక భాగం మోసిన తనకి అతడి సంపాదన మీద అధికారం లేదన్న నిర్ణయానికి ఎలా వచ్చిందా అని ఆశ్చర్యపోతూంటుంది. గాయత్రిలో ఇటువంటి ఆలోచనలు సుడితిరుగుతూండగానే రామమూర్తి ప్రార్థన ముగించుకుని వచ్చేవాడు.

రామమూర్తి చేసిన మంచి పనేమిటంటే, గాయత్రి ఆశ్రమానికి వచ్చిన తర్వాత గడచిన పక్షం రోజులలోనూ ఏ ఒక్కరోజూ ఆమెని వంటరిగా కూర్చోనివ్వకపోవడం.

ప్రతిరోజూ ఇద్దరికి తక్కువ కాకుండా, కొత్త వ్యక్తులని పరిచయం చేసేవాడు. ఎక్కువమంది తమ సమస్యలు, కష్టాలు వినడానికొక తోడు దొరికిందన్న సంతోషంతో గోడు వెళ్లబోసుకునేవారు.

కొంతమంది గాయత్రి పుట్టుపూర్వోత్తరాలు, కులగోత్రాలు ఆరా తీసేవారు. ఆత్మీయంగా స్నేహభావంతో మెలిగేవారిని వేళ్లమీద లెక్కపెట్టవచ్చన్నట్లుండేవారు. రామమూర్తితోపాటు ఉద్యోగం చేసి రిటైర్ అయిన ఒక వ్యక్తి మాత్రం గాయత్రికి, మూర్తికి వున్న బంధుత్వం గురించి అడిగాడు.


''బంధుత్వమేమీ లేదండీ. మొదట ఇద్దరం పరిచయస్తులం. మా ఇంటిపక్కన ఉండేవారు. నా భర్త, పిల్లలు ఊళ్లోలేని సమయంలో చిన్నచిన్న అవసరాలకి సహాయపడేవారు. ఆయన కలుపుగోలుతనం, మంచితనం మేము స్నేహితులుగా మారడానికి ఉపకరించాయి'' నవ్వుతూ చెప్పింది.

అతడు కూడా పైకి నవ్వుతూ విన్నా, లోపల మాత్రం అనుమానం తీరనట్లు కనుబొమలు ముడిపడివున్నాయి!

తిరిగివచ్చేస్తుంటే, అతడి ప్రవర్తనంతా గుర్తుకు వచ్చి, గాయత్రికి నవ్వొచ్చింది. భగవాన్నుమస్మరణలో ప్రశాంతతను పొందాలని వచ్చి, అనవసరమైన లౌకిక విషయాల పట్ల ఆసక్తితో ఉద్రేకం చెంది, పొందుతున్న కాస్త ప్రశాంతతను దూరం చేసుకోవడమేమిటో ఆమెకి అర్థం కాలేదు.

హఠాత్తుగా ఆమెకొక విషయం స్ఫురించింది.

ఒంటరితనంతోటి, ప్రేమరాహిత్యం తోటి బాధపడుతూ వాటిని దూరం చేసుకోవడానికంటూ ఆశ్రమానికి వచ్చినవాళ్ళే రకరకాల కారణాలతో, సంద్గిగ్దతలతో తమచుట్టూ



చిక్కని మానసిక వంటరితనపు గోడను మరిం బలంగా నిర్మించుకుంటున్నారు.

తోటివారినుంచి సానుభూతిని, సహాయా ఆశిస్తూకూడా, ఈర్ష్యాసూయాలతోటి ఎదుటి క్తిని మరింత ద్వేషించి, అనారోగ్య గ్రస్తులవు న్నారు.

స్వామి ఉద్దేశం అప్పటికర్థం అయిందామెకు అనురక్తితో విరక్తులవడమంటే ఇదేనా?

కుటుంబంతోనే కలిసి జీవించాలన్న కో నశించకపోయినా, నిర్లక్ష్యం చేయబడుతున్నామ కారణంతోను...తమని బాధకి గురిచేస్తూన్న రివాళ్లకు దూరమవటం ద్వారా, తమ అస నాన్ని, కోపాన్ని ప్రదర్శించాలన్న కో తోను...ఆత్మగౌరవాన్ని నిలబెట్టుకోవాలన్న లాషతోను...కుటుంబ జీవితానికి బలవంతం దూరమై, భగవంతునికి బలవంతంగా దగ్గరవు మని ప్రయత్నిస్తున్నారు.

చిన్నప్పుడెప్పుడో చదువుకుంది 'లెండర్ ది లాస్ట్ రెసార్ట్' అని. అలా భగవంతుడు, భ ఆనందానికి, మానసిక ప్రశాంతతకి ల రెసార్టా?

భక్తికి విరక్తి సూచన కాదు, విరక్తి భ మూలమూ కాదు కదా! మరిదేమిటి?

గాయత్రి మనసంతా ఆందోళనగా, అయో యంగా తయారయ్యింది!

★ ★ ★

''మీరు మీ అబ్బాయిల దగ్గరికి వెళ్ళిపొం మరో పదిహేను రోజులు గడిచిన తర్వాత చెప్ప గాయత్రి.

రామమూర్తి ఆశ్చర్యంగా చూసాడు.

''పిల్లలని ఉన్నతస్థితిలో చూడాలన్న సద శంతో మీ జీవితాన్ని, జీతాన్ని ధారపోసి చది చారు. ఇప్పుడు వారి సుఖాన్ని వారు చూసుక టామంటే ఎలా?''

''మీరిదివరకోసారి చెప్పారు గుర్తుంద పిల్లల్ని పెంచడం, పోషించడం వ్యాపారం కాద వాళ్ళిప్పుడు అదే అడుగు తారు!''

''నేను నా అనుబంధాన్ని ప్రదర్శిస్తే, మీరు మీ ఆత్మీయతని ప్రకటిస్తారనుకున్నాను. మీరు లాభనష్టాలు బేరీజు వేసుకుంటు న్నప్పుడు, నేనూ వ్యాపారంగానే పరిగణిస్తానని చెప్పండి. మీ బాగోగులు, ఖర్చులు అయినా చూడమనండి, లేదా చదువుకైన ఖర్చునైనా వడ్డీతోసహా తిరిగి ఇవ్వ మని చెప్పండి. లేదంటే మెయిం టెనెన్స్ కోసం కోర్టుకి వెళతానని చెప్పండి. లొంగితీరతారు. మీ మనసుకు కష్టం కలిగేట్లు మాట్లాడితే లాగి లెంప మీద కొట్టండి. కొట్టడం ద్వారా సమస్య పరిష్కా రమవుతుందని చెప్పడం నా ఉద్దేశం కాదు. ప్రతి సమస్యకీ ఏదో పరిష్కారం వుంటుంది. అది ఏవిట న్నది మన తెలివితేటలు, అనుభవం ఉపయోగించి తెలుసుకోవాలి.

మనం 'భవిష్యత్తు నిర్మించి ఇచ్చినా వారి భయానికి', 'మన భవిష్యత్తుని వెతుక్కోవలసిన పరిస్థితేవిటి?'

రామమూర్తి విస్మయంగా వింటూండిపో యాడు.

''నేనిప్పుడే తెలుసుకుంటున్నాను. జీవితం పట్ల నిజంగా విరక్తి చెందినవారికి, జీవితాన్ని పరి పూర్ణంగా అనుభవించినవారికీ ఈ ఆశ్రమం కానీ, మనలా పారిపోయి వచ్చినవాళ్ళకి కాదు...''

గాయత్రి ముఖంలోని స్థిరనిశ్చయం కలిగి స్తున్న ప్రకాశాన్ని ఆశ్చర్యంగా గమనిస్తుండగా, ఆశ్రమ వాలంటీర్ హడావుడిగా వచ్చాడు. ''గాయత్రిగారూ, మీ భర్త, పిల్లలు వచ్చారు'' రామమూర్తి చప్పున కేలండర్ వంక చూసాడు. గాయత్రి ఆశ్రమానికి వచ్చి ఆ రోజుతో, సరిగ్గా నెల.

★ ★ ★

''స్వామీ! ప్రభాకర్, నా పిల్లలు నన్ను ఇంటికి రమ్మని బ్రతిమాలడానికి వచ్చారు. నేను...నేను రేప్పొద్దున బయలుదేరి వెళదామనుకుంటు న్నాను.''

ఆమె వూహించినట్లు స్వామి నవ్వలేదు.

''శుభం'' అన్నాడు ప్రశాంతంగా.

గాయత్రి కొద్దిసేపు మౌనంగా ఉంది.

''వాళ్లు రాకపోయినా, రెండుమూడు రోజుల్లో నేనే ప్రయాణం కట్టి వుండేదాన్ని''

''...''

''నా చూపుడువేలి ఆసరాతో, జీవితపు మొట్ట మొదటి నడకనేర్చిన నా కన్నబిడ్డలు, నీ జీవితగ మనం ఇలా సాగాలి అని నిర్దేశిస్తే, తలవంచి అంగీ కరించడం, జీవితాన్ని పంచుకున్న భర్త బాధ్యతాయుత హితంగా సూచించిన జీవనశైలిని ఆచరించాలని నిర్ణయించుకోవడం... ఎంత తెలివితక్కువ పనులో ఆశ్రమంలో గడిపిన నెలరోజులలోనూ నాకు అర్థమవుతూ వచ్చింది.

సంపాదన అన్న బాధ్యతను మాత్రమే నిర్వ హించిన నా భర్తకున్న ఆత్మవిశ్వాసానికి, ప్రదర్శిం చిన అధికారానికి రెట్టింపు అభద్రతా భావానికి బాధకి, అతడికంటే ఎక్కువ బాధ్యతలను నిర్వర్తిం చిన నేనెలా లోనయ్యానన్నదే నాకు అంతుపట్టని విషయం. వారం క్రితం మొక్కలు నాటుతూ మీరు చెప్పిన ఉపమానం నా మనసుకు హత్తుకుపో యింది.

ఇంటి తోటలో వున్న మొక్కలు నచ్చలేదని, ఇంటిని పీకిపారేస్తామా అని అడిగారు. నిజమే! ఇల్లు కుటుంబమైతే, చుట్టూ మొలిచిన మొక్కలు ఆ కుటుంబ సభ్యుల మెదడులో రూపుదిద్దుకున్న ఆలోచనలు, మనస్తత్వాలు! పిచ్చిమొక్కలు పుట్టు కొస్తే పీకిపారేస్తాం. నేలనంతా తవ్వి కలుపుతీసి పారేస్తాం. మంచి పూలమొక్కల విత్తనాలు నాటి శరీర కష్టంతోనూ, ఎరువులతోనూ పెంచిపో షిస్తాం.

అంతేకానీ, మీరన్నట్లు ఇంటిని పీకిపారే యమూ, విడిచిపెట్టిపోము.''

''...''

''యజమానికి తోటమీద, ఇల్లాలికి కుటుంబ సభ్యుల జీవనవిధానం మీద ఒకేలాంటి హక్కు, బాధ్యతలు వుంటాయని అనుకుంటున్నాను. ఈ ఆలోచనావిధానం సమంజసమైనదే కదా స్వామీ!''

స్వామి చిరునవ్వుతో చూస్తున్నాడు.

''ఈ నెలరోజులూ నా ప్రయాణం ఒంటరి తనం నుంచి ఒంటరి తనంలోకి...అన్న భావనను కలిగించింది. కానీ అది, చిత్రంగా భయాన్ని బాధని కలిగించేలేదు. నేను ప్రవర్తించాల్సిన పద్ధతి ఇది కాదేమోనన్న ఆలోచనని రేకెత్తించింది. ఇప్పటి నుంచీ ప్రారంభమయ్యే కొత్త జీవితాన్ని ఎదుర్కొనేందుకు అవసరమయ్యే ఆత్మ సంయమనాన్ని, శక్తినీ ఆ భగవంతుడు నాకు ప్రసాదించాలని ఆశీర్వదించండి!''

''విష్ యు ఆల్ ది బెస్ట్'' అన్నాడు స్వామి నవ్వి.

''హోల్డ్ చేసే కెపాసిటీని పెంచుకో మని నా భర్త నాకు సలహా ఇచ్చాడు. ఒక స్త్రీ నిజంగా 'హోల్డ్' చెయ్యదలచు కుంటే, అది 'అటాచ్' చెయ్యడానికి ఎంత భిన్నంగా ఉంటుందో అతడికి తెలి యజెప్పాక, ఇద్దరం కలిసి వస్తాం. అప్పుడు మాత్రం భక్తి కోసం! ముక్తి కోసం!! ★

